


www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 20, అక్టోబర్ 2024 పేజీలు: 04


# లకావత్ శ్రీను కుటుంబానికి న్యాయం చేస్తాం

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- కుటుంబ కలహాలతో పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం..
- మెరుగైన చికిత్స కోసం ఎంజిఎం ఆస్పత్రికి తరలింపు
- చికిత్స పొందుతూ కన్నుమూత..
- శ్రీను భౌతికకాయానికి నివాళ్లర్పించిన ఎమ్మెల్యే..





పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-అక్టోబర్ 19: మండలం కేంద్రంలోని కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లాకవత్ శ్రీను కుటుంబ కలహాలతో నిన్న పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌కీ తరలించగా చికిత్స పొందుతూ దురదృష్ట వశత్తు ఈరోజు ఉదయం మరణించారు, ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసన శాసన సభ్యురాలు మిగతా 2లో..



# గంగపుత్రలకు వరం ఉచిత చేపల పంపిణీ

- ప్రతి ఒక్క కుల వృత్తిదారులను అభివృద్ధి పథంలో నడిపియడమే ప్రభుత్వ లక్ష్యం..
- మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయం
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

వివరాలు 03లో..





# పెబ్బేరు సంత స్థలంపై సందిగ్ధం!

- ఎమ్మెల్యే, కలెక్టర్, ఇతర ఉన్నత అధికారులపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం..

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్‌న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి): పెబ్బేరు సంతస్థలంపై సందిగ్ధ వాతావరణం నెలకొంది. జిల్లాలో విపరీతంగా డిమాండ్ ఉన్న పెబ్బేరు సంత స్థలం ప్రభుత్వానిది, అర్చకులది అంటూ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో వాదోప వాదాలు జరిగిన పిమ్మట సంత స్థలం అర్చకులకే దక్కుతుందని న్యాయ స్థానం తీర్పు వెలువ మిగతా 2లో..



# లకావత్ శ్రీను మృతదేహాన్ని పరిశీలించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

మార్చురీలో ఉన్న భౌతికాయాన్ని, సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. లకవత్ శీను ఆత్మహత్యయత్నానికి పాల్పడం చాలా బాధాకరం అని,ఆత్మహత్యకు కారకులు ఎవరు అనే విషయాలు తెలియవలసి ఉందని, కారకులు ఎవరైనా ఉపేక్షించేది లేదని, చట్టసంబద్ధమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని తక్షణమే వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషొర్ ఘ  ఫోన్ చేసి జరిగిన సంఘటనపై ఆరా తీసి బాధితులకు న్యాయం చెయ్యాలని కోరడం జరిగింది.



# పెబ్బేరు సంత స్థలంపై సందిగ్ధం!

(మొదటిపేజీ తరువాయి..)

రించినట్లు తెలుస్తోంది. తీర్పు అర్చకులకు అనుకూలంగా రావడంతో సంత స్థలం ప్రభుత్వానిదేనని హైకోర్టులో పిల్ దాఖలు చేసి పూర్వపు పూర్తి ఆధారాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించి కోట్లాది రూపాయల విలువ చేసే సంత స్థలాన్ని ప్రభుత్వ పరం చేయాలని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ఎమ్మెల్యే మేఘారెడ్డి యోచిస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారులు సంత స్థలానికి సంబంధించి పూర్తి ఆధారాలను వెలికి తీయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తరుణంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్ల రూపాయలను ఎర వేసేందుకు యత్నించడం తో ఎమ్మెల్యే సాసేమిరా అన్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యాయ స్థానం నుంచి అనుకూల తీర్పు పొందిన పట్టాదారులు తప్పుడు ప్రచారానికి తెగబడ్డారు.



### కలెక్టర్ ఎమ్మెల్యేను వదలడం లేదు..

న్యాయస్థానాలలో సమర్పించిన ఆధారాలతో ఎవరికి తీర్పు అనుకూలంగా వచ్చినప్పటికీ మరో వర్గం మరో మారు న్యాయపోరాటానికి దిగుతుండడం చూస్తూ ఉంటాం. ఇదే తరహాలో ఎవరి పని వారు చేసుకుని వెళ్తుంటారు. కానీ జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆర్డీవో ఇతర అధికారులు, ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేను సైతం తప్పుడు ప్రచారంలోకి లాగుతూ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తహసిల్దార్, మునిసిపల్ కమిషనర్ లు హైకోర్టులో న్యాయస్థానానికి వెళ్లకుండా ఉపసంహరించుకున్నారని, లిఖిత పూర్వకంగా రాసిచ్చారని విస్తృతంగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులను, ఉన్నతాధికారులను తప్పుడు ప్రచారంలోకి లాగుతుండడం పట్ల ఎమ్మెల్యే మెగా రెడ్డి తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు తెలుస్తోంది. సంత స్థలంపై సమగ్ర ఆధారాలతో న్యాయపరంగా ముందుకు వెళ్లి కోట్లాది రూపాయల సంతస్థలాన్ని ప్రభుత్వానికి దక్కించాలని ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది.







# హిందూ దేవాలయాలపై దాడులు చేసిన ఎంతటి వారినైనా వదిలిపెట్టం

- లాఠీఛార్జీలో గాయపడ్డ పార్టీ కార్యకర్తలను పరామర్శించిన కేంద్ర మంత్రులు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-అక్టోబర్ 19:

మత విద్వేషాలను రెచ్చగొడుతు, హిందూ మనోభావాలను దెబ్బతీస్తున్న ఎంతటి వారినైనా వదిలిపెట్టే పరిస్థితి లేదు అని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ దేవాలయం వద్ద జరిగిన లాఠీచార్జిలో గాయపడ్డ ఓల్డ్ బోయిన్ పల్లి హస్మాత్ పేట్ నివాసి సాయి, 4వ వార్డు పికెట్ కు చెందిన గుడిపల్లి వెంకట్ నివాసానికి వెళ్లిన, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందువుల దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోకుండా, హిందువులపై పోలీసులు దాడి చేయడం సిగ్గు చేటు అని, శాంతియుతంగా నిరసన చేస్తున్న వాళ్ళపై ఇలాంటి లాఠీ ఛార్జ్ లు చేయడం ఎంతవరకు సమంజసం అని పోలీసులపై ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భానుక నర్మద మల్లికార్జున్, బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ, స్థానిక కార్పొరేటర్ కొంత దీపిక నరేష్, బి ఎన్ శ్రీనివాస్ చీర శ్రీకాంత్, బోయిన్పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ఎస్సీ మోర్చా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండుల్ల జగదీష్ బాబు, సత్యమూర్తి రఘు తదితరులు పాల్గొన్నారు.




# సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు జిల్లా విద్యాశాఖాధికారి డా.ఎం .గోవిందరాజు శనివారం భూమి పూజ చేశారు.ప్రతి మూడవ శనివారం పాఠశాలల్లో జరిగే పేరెంట్స్ మీటింగ్స్ ను పరిశీలించడానికి పర్యటిస్తున్న ఆయన యాపర్లకు చేరుకొని అక్కడి హైస్కూల్ లో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఈ. ఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడంలో తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని ,పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తున్నామని వివరించారు.ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచాడానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. యాపర్ల హై స్కూల్ ను దత్తత తీసుకుని అభివృద్ధి పనులు చేపడుతున్న దాతలు నరేందర్ రెడ్డి ఆయన కుమారుడు శ్రీహరి రెడ్డిని అభినందించారు.గ్రామీణ స్థాయి పాఠశాలలను తీర్చి దిద్దడంలో అక్కడి ప్రజల సహకారం ఉండాలని డి ఈ ఓ గోవిందరాజు పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు రెగ్యులర్గా విద్యార్థుల పాఠశాలకు పంపించాల న్నారు.ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాల న్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పలుస శంకర్ గౌడ్, కాంప్లెక్ హెచ్ ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు వెంకటేశ్, మెయినోద్దిన్,ఈశ్వర్రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, వెంకటేష్ శర్మ, స్వరాజ్యం బాబు రెడ్డి, చైర్మన్ జయమ్మ ఉపా ధ్యాయులు బాలమ్మ, ఇందిర,రమేష్, ఆంజనేయులు, కవిత, శివాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రెయిన్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న మహిళకు ఆపన్న హస్తంగా నిలిచిన తీన్మార్ మల్లన్న

**ఫోకస్ న్యూస్ ప్రతినిద్ర సైదులు అక్టోబర్ 19**
పాలకుర్తి మండలం,గూడూరు లో నిరుపేద కుటుంబానికి చెందిన వైట్ల మహాలక్ష్మి %ఽ/శీ% భిక్షపతి గత కొన్ని రోజుల నుండి అనారోగ్య(బ్రెయిన్ ఇన్ఫెక్షన్)సమస్యతో బాధపడుతుంది.సర్జరీ చేయించుకోవడానికి సరిపడ డబ్బులు లేని దీన స్థితిలో ఉన్న ఆ కుటుంబం స్థానిక తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ బ్రహ్మచారి నీ సంప్రదించి తమకు వైద్యం అందించే ప్రయత్నం చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన బ్రహ్మచారి విషయాన్ని %మీజ% తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లడంలో వెంటనే స్పందించిన మల్లన్న సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భాగ్యలక్ష్మి సర్జరీ కోసం 5,00,000/-(ఐదు లక్షల రూపాయలు) %ూజ% అందించారు.సమస్య గురించి చెప్పిన వెంటనే స్పందించి తనకు వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన %మీజ% తీన్మార్ మల్లన్నకి,జిల్లా కో కన్వీనర్ బ్రహ్మచారితో పాటు జనగామ జిల్లా తీన్మార్ మల్లన్న టీం సభ్యులకు భాగ్యలక్ష్మి,ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ప్రజల సమస్యను తన సమస్యగా భావించి ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి జిల్లా కో కన్వీనర్ బ్రహ్మచారినీ పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యుడు విజయ్,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వాలా హరీశ్ రావుచే నిత్యవసర సరుకుల పంపిణీ

**నేటి ఫోకస్ న్యూస్ శేరిలింగంపల్లి ....**
మానవసేవే మాధవసేవ అన్న నినాదం స్ఫూర్తి మేరకు జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన హాఫీజ్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు వాలా హరీష్ రావు ఈ సందర్భంగా శనివారం మదీనాగూడ రామకృష్ణ నగర్ సర్కిల్ నందు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వాలా హరీష్ రావు జిహెచ్ఎంసి పారిశుధ్ద్య కార్మికులకు నిత్యవసర వస్తువుల కిట్టును పంపిణీ కార్యక్రమం చేపట్టి తన దాతృత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా వాలా హరీష్ రావు మాట్లాడుతూ నిత్యము పరిసరాల పరిశుభ్రతతో పాటు మన ఆరోగ్య భద్రత విషయంలో పాటుపడుతున్నా పరిశుద్ధ కార్మికులను గౌరవించుకోవడం సంతోషంగా ఉందని సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో వాల హరీష్ రావు తో పాటు పారిశుద్ధ్య కార్మికుల



నిత్యావస్రాల కిట్టు పంపిణీ సహదాతలు షేక్ మీరావలి రసూల్ తోపాటు బాబు మోహన్ మల్లేష్, ఉమామహేశ్వరరావు, కృష్ణారావు, విష్ణు రెడ్డి ,లక్ష్మణ్ నాయుడు, భాను ప్రకాష్, రాము, గణేష్ రెడ్డి, మల్లేష్ యాదవ్, రంగారావు, ఆనందరావు, వీరభద్ర రావు, కేశవరావు లతో పాటు కాలనీ సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



## సాయి నగర్ కాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 19**
అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీ రెండో వార్డులో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాలతో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షుడు కటకం రఘురాం కాలనీలోని ఉన్న సమస్యలను పరిశీలించి కాలనీ ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి కాలనీ పై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని ఆమె ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రలకు వరంగా మారిన ఉచిత చేపల పంపిణీ

### ప్రతి ఒక్క కుల వృత్తిదారులను అభివృద్ధి పథంలో నడిపియడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### బిమత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి**
రాయపర్తి మండలం, మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమాన్ల యశస్విని రెడ్డి



ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి తెలిపారు,అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రేడ్డి కృషి చేస్తున్నారాని తెలిపారు,నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప



పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఏల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మత్స్యశాఖ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వాహనాలను సొంత వాహనాలుగా చూసుకోవాలి





## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పోలీసు శాఖకు చెందిన వాహనాలను తమ సొంత వాహనాలుగా చూసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన వాహనాల తనిఖీ, డ్రైవర్లకు శిక్షణ వంటి అవగాహన కార్యక్రమానికి ఎస్పి గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు వాహనాలు నడిపే డ్రైవర్లు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ నియంత్రణ కోల్పోకుండా నడపాలని కోరారు. ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు వెళ్లే సమయంలోను వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాల నడపాలని సూచించారు. ప్రతిరోజు సొంత వాహనాల వలె పోలీసు శాఖకు చెందిన వాహనాలను శుభ్రంగా ఉంచుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు వేగ పరిమితి ఇతర నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహనతో ఉండాలని అన్నారు. వాహనాలకు ఇంజన్ ఆయిల్, బ్రేక్, క్లచ్ ఆయిల్స్, కూలెంట్ ఆయిల్, టైర్లలో గాలి సక్రమంగా ఉండేలా చూపుకోవాలని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి రాందాస్ తేజావత్, అదనపు డిఎస్పి (ఏఆర్) వీరారెడ్డి, డిఎస్పి వెంకటేశ్వర్లు, డిసిఆర్బి డిఎస్పి కృష్ణ కిషోర్, వనపర్తి సీఐ నాగభూషణరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, సిబ్బంది శివకుమార్ గౌడ్, రామాంజనేయులు, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



# దుండగుడికి కఠినమైన శిక్ష పడేలా చేస్తాం

### దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే, మంత్రి నిధుల నుండి 20 లక్షలు



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 19:**



సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోని ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో జరిగిన సంఘటన గురించి, దేవాలయ కమిటీ సభ్యులు కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీ గణేష్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి జరిగిన సంఘటన గురించి వివరించారు. అనంతరం మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు శాసనసభ్యులు శ్రీగణేష్ జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేశారు... ఈ ఘటనకు పాల్పడిన దుండగుడికి కఠినమైన శిక్ష పడేలా చేస్తామని అన్నారు.. మరోకసారి దేశంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి చర్యకు ఎవరైనా పాల్పడాలని చూస్తే భయపడే విధంగా ఉండాలని అన్నారు... ఈ సంఘటనని రాజకీయ చేయకుండా అందరూ సహకరించాలని అన్నారు.. అనంతరం శాసనసభ్యులు శ్రీ గణేష్ తన సొంత నిధులు 10 లక్షలు మరియు మంత్రివర్యులు ప్రభుత్వం నిధులనుండి 10 లక్షలు దేవాలయ పునర్నిర్మాణానికి అందజేస్తామని దేవాలయ కమిటీ వారికి తెలిపారు... దీనికి దేవాలయం కమిటీ వారు ప్రభుత్వానికి మరియు మంత్రివర్యులు పొన్న ప్రభాకర్ గౌడ్ కు మరియు శాసనసభ్యులు శ్రీగణేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కిరణ్, వంశీ, రంజిత, ముప్పిడి మధుకర్, శేఖర్ ముదిరాజ్, బలవంత రెడ్డి, సదానంద, మారుతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుతంగా నిరసన చేస్తున్న బిజెపి నేతలపై లాఠీచార్జి దుర్మార్గం

### కాంగ్రెస్ ప్రభుత్వంలో దేవాలయాలకు రక్షణ లేదు

### కూకట్ పల్లి బిజెపి పార్టీ ఇన్ చార్జీ మాధవరం కాంతారావు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంటు అక్టోబర్ 19:**

దేవాలయాలకు రక్షణ కల్పించవలసిన ప్రభుత్వం పోలీసు యంత్రాంగం, ప్రత్యక్షంగా బిజెపి పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ఇలాంటి లాటి చార్జి లు చేయడం దుర్మార్గమైన చర్య అని, కూకట్ పల్లి బిజెపి పార్టీ ఇన్ చార్జీ మాధవరం కాంతారావు అన్నారు. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ దేవాలయం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నా బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జిలో గాయపడ్డ ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన సాయి ని ఆయన పరామర్శించారు. మరోసారి హిందూ దేవాలయాలపై ఇలాంటి ఘటనలు జరిగితే, హిందువులందరూ రోడ్డుపైకి వస్తే ముస్లింలు ఎవరు బయటకు వచ్చే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి పార్టీ కన్వీనర్ శ్రీకర్ రావు, ఎస్సీ మోర్చా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండుల్ల జగదీష్ బాబు, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు సత్యమూర్తి, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మరో వరల్డ్ రికార్డు కోసం సిద్ధమవుతున్న

# శ్రీ చైతన్య విద్యార్థులు



### గణిత శాస్త్రం లో ప్రావీణ్యం సంపాదించడమే లక్ష్యం ప్రిన్సిపాల్ యు.వాణి

**నేటి ఫోకస్ న్యూస్ శేరిలింగంపల్లి**

శ్రీ చైతన్య యాజమాన్యం గణిత శాస్త్రానికి సంబంధించిన 600 సూత్రాలను అవలీలగా చెప్పగలిగే పిల్లలను తయారు చేసి మూడో వరల్డ్ రికార్డ్ ఈ నవంబర్ నెలలో సాధించబోతున్నారని చెప్పడానికి గర్వకారణంగా ఉందని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ యు.వాణి తెలిపారు. నల్లగండ్ల బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గణిత శాస్త్రానికి సంబంధించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ పిల్లల్లో ఎంతో మేధాశక్తిని పెంపొందిస్తుందని, ఈ తరం పిల్లలకు గణిత శాస్త్రం అంటే ఒక రకమైన భయం ఏర్పడుతుందని, సులువుగా చేసే లెక్కలను కూడా తమ మెదడుకు పదును పెట్టకుండా భూతద్దంలో చూస్తూ ఇతర ఎలక్ట్రికల్ సాధనాలపై ఆధారపడుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలనుంచి దూరం చేయడానికి గణితశాస్త్రం మీద ఒక పట్టును ఏర్పరచడానికి శ్రీ చైతన్య యాజమాన్యం వారు చేస్తున్న అద్భుతమైన ప్రయత్నం. అని వారు గణిత శాస్త్రానికి సంబందించిన 600 సూత్రాలను అవలీలగా చెప్పగలిగే పిల్లలను తయారు చేసిందన్నారు. ఇందులో శ్రీ చైతన్య పాఠశాల, నల్లగండ్ల ప్రీప్రైమరీ, ప్రైమరీ మేవరిక్స్ విభాగానికి సంబంధించిన విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఆర్. ఐ. అనిత మాట్లాడుతూ ఇంతకు ముందే మా స్కూల్ విద్యార్థులు రెండు సార్లు వరల్డ్ రికార్డ్ లో పాల్గొన్నారని, పిరియాడిక్ టేబుల్ పై చేశారని, రెండోసారి 100 వరకు మ్యాథమెటిక్ టేబుల్ పై ఇప్పుడు అప్ టూ 600 వరకు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డులో విద్యార్థులు విజయకేతనం ఎగురవేయాలని ధీమా వ్యక్త%శీ% చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి మహత్తర అవకాశం కల్పించిన శ్రీ చైతన్య సీఓఏ పుష్పవల్లి కి, ఏజీఎం శివరామకృష్ణ కు, ఆర్. ఐ. అనిత కు, నల్లగండ్ల ప్రిన్సిపాల్ వాణి కి, అకాడమీ కోఆర్డినేటర్ అన్నపూర్ణ కు, నల్లగండ్ల ప్రైమరీ ఇంచార్జ్ అమలకు, ప్రాథమిక విభాగానికి చెందిన ఉపాధ్యాయు లకు ప్రోత్సహించిన తల్లితండ్రులకు పోటీలో పాల్గొనే విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.